బాలమిత్ర , జూన్ - 1999, పుట : 56-57, జి. రామలక్ష్మి - హైదరాబాదు

## లేడీస్ స్పెషల్

## పిల్లల పెంపకంలో తల్లి బాధ్యత

సహజంగా పిల్లలు పెంపకంలో తల్లి బాధ్యతే ఎక్కువ వుంటుంది. తండ్రి కావల్సినవి తేగలడు - పెట్టగలడు, చూడగలడు. కానీ పొద్దస్తమానం ఉండే పిల్లల్ని పెంచడం మంచి చెడ్డలు చూడటం లాంటివి మాత్రం చేయలేడుకదా! ఇంటి బాధ్యత ఇల్లాలిదయితే - సంపాదించడం పోషించడం ఆర్థికపరిస్థితులను మెరుగుపరచడం లాంటి బాధ్యతలన్నీ మగవారికే చెందుతాయి కదా! అందుకని సంపాదన కోసం తండ్రి బయట తిరగక తప్పదు. కాబట్టి ఇంట్లో ఉండే పిల్లలను చూసుకోవాల్సింది తల్లులే! పిల్లల్లో ఏ వంకరలు, అల్లరులు, చదువురానితనం, మంకుపట్టు, ఇవేం పెరిగినా నలుగురూ తండ్రిని అనరు తల్లినే అంటారు. తల్లిపెంపకం ఇదేం పెంపకమమ్మా అంటూ అందుకని తల్లే ఇలా జాగ్రత్త వహించాలి. పిల్లల విషయంలో పెంపకంలో

1. గారం చేసినప్పుడు గారం చేసినా అల్లారుముద్దుగానే గోరుముద్దలు తినిపిస్తూనే పెంచుతున్నా అల్లరి, ఆకతాయితనం, చదువుకోకపోవడం, స్కూలుకు వెళ్ళననటం, ఇలాంటి పనులను అరికట్టి కొట్టో తిట్టో ఈ విషయాల్లో భయం చూపించి మంచి దారిని చూపించాలి. అప్పుడే పిల్లలు ఒక క్రమశిక్షణకు మంచి నడవడికకు అలవాటుపడతారు.

2. చిన్న చిన్న దొంగపనులు చేస్తుంటే ముందే మందలించాలి. అరికట్టాలి. అంతే కాని నవ్వటం, మనమే వాళ్ళని ప్రోత్సహించడం చేయకూడదు.

3. గోడలు - చెట్లు - పిట్టగోడలు ఇవి ఎక్కనివ్వకూడదు. పడితే తర్వాత మనమే ఇబ్బందిపడాల్సి వస్తుంది.

4. పెద్దవాళ్ళతో కూర్చోనివ్వకండి. పెద్ద కబుర్లు చెప్పనివ్వకండి. విననివ్వకండి అంటున్నా వింటున్నా మందలించండి.

5. మీరు పెట్టినదే, మీరే ఏదైనా ఇవ్వనిదే వాళ్ళని సొంత పెత్తనంగా తీసుకోడాలు, తినడాలు చెయ్యనివ్వకండి. తిండి విషయంలో కూడా వాళ్ళని ఓ పద్ధతిలో పెంచాలి. చూడాలి.

ఇలా ప్రతి విషయంలోనూ, పిల్లల విషయంలో పెద్దలు జాగ్రత్త తీసుకోవాలి. ఎందుకంటే పిల్లఅ కదా వాల్ళకు తెలీదు, అందుకనే ఓ కంట చూస్తూ వాళ్ళని కంట్రోల్లో పెడుతూ బుద్ధిమంతులుగా పెంచాల్సింది తల్లే మరి! మంచి పేరయినా, చెడ్డపేరయినా వచ్చేది తల్లికే కాని, పిల్లలకి కాదు.

## సౌందర్యలహరి

## 'వయసునుబట్టి అలంకరణ'

వయసునిబట్టి అలంకరణ ఉండాలి. అది అందరికీ ఆరోగ్యంగా అనిపిస్తుంది.

కాబట్టి వయసుని దృష్టిలో పెట్టుకుని అలంకరించుకోవటం నేర్చుకోవాలి. లేదంటే తెలుసుకోవాలి.

1. చిన్నపిల్లలకు గౌన్లు, స్కర్టులు బావుంటాటి. వాళ్ళకి నగలు అవసరంలేదు. అందానికి పెట్టిన నగలు ఆపదకి దారితీసే ప్రదానం వుంది. ఎందుకంటే దొంగతనాలు ఎక్కువగా జరుగుతున్న రోజుల్లో, దొంగతనం మాట అటుంచితే పిల్లల ప్రాణాలకే అపాయం కలగవచ్చు కనుక, పిల్లలకు నగలు అలంకరించకూడదు.

2. పది ఏళ్ళ వయసువారికి లంగాలు, బ్లౌజులు బావుంటాయి. పూసలకి సంబంధించినవి మెడలో వెయ్యాలి. కాలికి గజ్జెలు బావుంటాయి. చేతికి ఒక్కొక్క గాజు లావుపాటివి వెయ్యాలి.

3. టీనేజ్ వారికి లంగా - ఓణీలు బావుంటాయి. చేతినిండా గాజులు - మెళ్ళో గొలుసు, చెవులకు లాలాకులు అవి అందంగా అనిపిస్తాయి. కాలికి పట్టీలు చాలా బావుంటాయి.

4. టీనేజ్ దాటితే శారీస్ అందాన్నిస్తాయి. హుందాగా తయారవచ్చు. ఏ నగలయినా ఎన్నయినా పెట్టుకోవచ్చు. అందంగా ఉంటుంది.

5. కాలేజీ పిల్లలయితే డ్రస్సులు తప్పనిసరిగా వేసుకుంటారు. కాబట్టి వాళ్ళు సింపుల్‌గా ఉండే చైనూ, ఒక్కో బాంగిల్ వేసుకుంటే చాలు.

6. మిడిల్ ఏజ్, ఓల్డ్ ఏజ్‌లకు చీరకట్టు - సిగ - పెద్దబొట్టు అవే హుందాతనాన్నీ, పెద్దరికాన్నీ విలువనీ ఇస్తాయి.

7. నైటీలు ఎవరయినా సరే మిడిల్ ఏజ్ వరకూ నైట్‌లోనే ధరిస్తే బావుంటుంది. డే టైమ్‌లో నైటీలతో తిరగడం బావుండదు. ఆక్షేపణంగా వుంటుంది. విడోలు, ఓల్డ్ ఏజ్ వాళ్ళు, లావుగా ఉన్న వాళ్ళు, నైటీలు ధరిస్తే బావుండదుసుమా!

ఇలా వయసుని బట్టి అలంకరణ ఉంటేనే మరింత అందంగా వుంటుంది. మనకీ చూసేవాళ్ళకీ కూడా!